మాడ్గులపల్లిలో పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఏడీఏ నాగమణి

కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలి

- ఏడీఏ నాగమణి

మాడ్గులపల్లి, నవంబర్ 2: రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని ఏడీఏ నాగమణి అన్నారు. గురువారం మండల కేంద్రం లోని పీఏఎసీఎస్ కొనుగోలు కేంద్రాన్ని ఆమె సందర్శించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు ప్రభుత్వ మద్దతు ధర లభిస్తుందని అన్నారు. రైతులు ఎవరూ మధ్య దళారులకు అమ్మి మోసపోకుండా కొనుగోలు కేం ద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. ఇప్పటివరకు 3వేలకు పైగా బస్తాలను కొనుగోలు చేసినట్లు ఆ మె తెలిపారు. ఏవో సైదానాయక్, ఏఈవో పార్వతి తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలి

మిర్యాలగూడ రూరల్, నవంబర్2: ప్రభుత్వ పథకాలను పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిసెంట్లు సమర్థవంతంగా అమలు చేయాలని ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిసెంట్లకు, సిబ్బందికి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీ నుంచి 25 మంది కూలీలతో ఉపాధి పనులు చేయించాలని ఆదేశించారు.ఉపాధి ఈసీ మాచర్ల కళావతి, పురేషోత్తం, టెక్నికల్ అసిస్టెంట్లు , మేట్లు తదితరులు పాల్గొన్నారు.

ఆలగడపలో పోలీసుల కవాతు

మిర్యాలగూడ రూరల్, నవంబర్2: అసెంబ్లీ ఎన్నిక సందర్భంగా మండలంలోని సమస్యాత్మక గ్రామమైన ఆలగడపలో గురువారం పోలీసులు కవాత్ నిర్వహించారు. డీఎస్పీ వెంకటగిరి, రూరల్ సీఐ సత్యనారాయణ, ఎస్సై నర్సింహులు, ఏఎస్సై ఉమాపతిరావుతో పాటు పోలీసులు, సీఆర్పీఎఫ్ జవాన్లు కవాత్‌లో పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED BDS DOCTORS
కోదాడ, హుజూర్‌నగర్, జగ్గయ్యపేటలోని ప్రఖ్యాత డెంటల్ హాస్పిటల్‌లో పనిచేయుటకు BDS డాక్టర్స్ కావలెను. ఆకర్షణీయమైన శాలరీ ఇవ్వబడును. వివరాలకు సంప్ర॥9966108455 & 9160782031.
NLG-

WANTED
★ రక్షణ సెక్యూరిటీ ఫోర్స్ నల్గొండలో షాపింగ్ మాల్స్ కొరకు పని చేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్ మరియు సెక్యూరిటీ సిబ్బంది మరియు వాలెట్ పార్కింగ్ డ్రైవర్ అర్జెంటుగా కావలెను. 12 గంటల Duty. సంప్ర: 8500199996, 9866949219
NT-320232

WANTED
★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో పృథ్వుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+చ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

PLOT FOR SALE
★ Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలలో. 9154102338.
NT-320528

BUSINESS OFFER
★ ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయం, పర్యావరణానికి అనుకూలం. 100% ఆర్గానిక్ విలువలతో తయారవుతున్న *బయోడిగ్రేడబుల్* కవర్లను మార్కెటింగ్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు మరియు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించండి: 9848211153, 9490786468.
NT-320324-All

PLOT FOR SALE
★ DTCP & RERA అప్రూవ్డ్ భువనగిరి-నల్గొండ హైవేకు ఆనుకొని RRR & న్యూ స్టేట్ హైవేకు అతి దగ్గరలో కమర్షియల్, రెసిడెన్షియల్ ప్లాట్లు కలవు. 9010054236.
NT-320730

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | తొలుపునూరి : 9182777638

సీఎం కేసీఆర్‌తోనే సమగ్రాభివృద్ధి

- ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు
- మిర్యాలగూడ పట్టణంలో హోరెత్తిన ప్రచారం
- వీధుల్లో గులాబీ జెండాల రెపరెపలు

ఎన్నికల ప్రచారంలో వృద్ధుడిని అప్యాయంగా పలకరిస్తున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ, నవంబర్ 11: మిర్యాలగూడ మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధి సీం కేసీఆర్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. గురువారం పట్టణంలోని షాబునగర్, గాంధీనగర్, విద్యా నగర్, రాంనగర్, తాళ్లగడ్డ, చైతన్యనగర్ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రగతియాత్ర నిర్వహించారు. గాంధీనగర్‌లోని శ్రీకనకదుర్గ, ముత్యాలమ్మ దేవాలయాల్లో ఎమ్మెల్యే భాస్కర్‌రావు ప్రత్యేక పూజలు చేశారు. ఆయా వార్డుల పరిధిలోని వీధుల్లో ఎమ్మెల్యే భాస్కర్‌రావు ప్రచారాన్ని కొనసాగించారు. ఎమ్మెల్యే ప్రచారం సందర్భంగా మహిళా కోలాట బృందాలు తమ అభిమాన నాయకుడికి స్వాగతం పలికారు. పలు వీధుల్లో మహిళలు బొట్టుపెట్టి, మంగళహారతులతో ఆశీర్వదించారు. పలువురు బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే భాస్కర్‌రావుకు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. వార్డుల్లోని వీధులు గులాబీ జెండాలతో లన్ని బీఆర్ఎస్ జెండాలతో రెపరెపలాడాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాస్కర్‌రావు మాట్లాడుతూ వ్యాపారపరంగా ప్రసిద్ధికెక్కిన మిర్యాలగూడ మున్సిపాలిటీ వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్రంలో మున్సిపాలిటీలు గణనీయంగా ప్రగతిని సాధిస్తున్నాయని, దీనికి మంత్రి కేటీఆర్ కారణమన్నారు. ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి బస్తీ దవాఖానలను ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కిందని తెలిపారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కోసం వంద కోట్లను ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో పొందుపరిచిన సంక్షేమ పథకాలన్ని అమలు కావాలంటే మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే రావాలన్నారు. ప్రజలందరు కారు గుర్తుకు ఓటు వేసి తనకు హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, కౌన్సిలర్లు ఉబ్బపల్లి వెంకమ్మసోములు, బంటు రమేష్, బాసాని అలివేలుగిరి, పూనాటి లక్ష్మీనారాయణ, నాయకులు బంటు కాత్యాయని, దైద సోముసుందర్, కుప్పాల సుబాబ రావు, పెద్ది శ్రీనివాస్ గౌడ్, అల్లాని రమేష్, రేపాల రమేష్, బంటు శ్రీను, గోపాలకృష్ణ, గొంగిడి సైది రెడ్డి, దైద నర్సింహా, పద్మ, ఎల్లమ్మ పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లో చేరికలు

మిర్యాలగూడ: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పట్టణానికి చెందిన ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు భారీగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. గురువారం పట్టణంలోని 1వ వార్డు ఇన్‌చార్జి పూనాటి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు కోల రామస్వామి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి తన అనుచరులు 200 మందితో పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు సమక్షంలో పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు వారికి పార్టీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే మి ర్యాలగూడ అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించిందని తెలిపారు. అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరడం అభినందనీయమన్నారు. కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో నాగిళ్ల శివ, దాసరాజు ప్రసాద్, బంటు పెద్దులు, బంటు మట్టయ్య, బంటు ప్రసాద్, శివ, గోపితోపాటు మరి కొందరు ఉన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, వైస్ చైర్మన్ కుర్ర విష్ణు తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మహిళలు

వంద మీటర్ల దూరం వరకు ఇతరులకు అనుమతుల్లేవ్

- నామినేషన్ల స్వీకరణకు సర్వం సిద్ధం
- ఆర్డీఓ, ఆర్ఓ చెన్నయ్య

మాట్లాడుతున్న ఆర్డీఓ చెన్నయ్య, డీఎస్పీ వెంకటగిరి

మిర్యాలగూడ, నవంబర్ 2: నామినేషన్ కేంద్రం వద్ద నుంచి వంద మీటర్ల దూరం ఇతరులకు అనుమతులు ఉండవని ఆర్డీఓ, ఆర్ఓ చెన్నయ్య సూచించారు. గురువారం ఆర్డీఓ చెన్నయ్య, డీఎస్పీ వెంకటగిరితో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలకు పోటీ చేసే అభ్యర్థుల నుంచి శుక్రవారం నామినేషన్లను స్వీకరించనున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ ఆర్డీఓ కార్యాలయంను రిటర్నింగ్ అధికారి కార్యాలయంగా ఏర్పాటుచేశారు. నామినేషన్ల స్వీ కరణకు అన్ని ఏర్పాట్లుచేసినట్లు చెప్పారు. ఈనెల 3వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈనెల 5వ తేదీ ఆదివారం సెలవు కావడంతో ఆరోజు నామినేషన్లను స్వీకరించరని, అభ్యర్థులు గమనించాలని తెలిపారు.

144 సెక్షన్ అమలు

అసెంబ్లీ ఎన్నికల నామినేషన్లను స్వీకరించే కేంద్రాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు డీఎస్పీ వెంకటగిరి తెలిపారు. ఆర్వో కార్యాలయానికి ఇరువైపులా వంద మీటర్ల దూరంలో బారి కేడ్లను ఏర్పాటు చేశామన్నారు. ఈనెల 3వ తేదీ నుంచి 10వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరించే సమయం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు కేంద్రం వద్ద 144సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఖమ్మం, కోదాడ నుంచి వచ్చే వాహనాలను ఈదులగూడ బైపాస్ మీదుగా దారి మళ్లిస్తున్నట్లు తెలిపారు. రాజీవ్‌చౌక్ నుంచి వచ్చే వాహనాలను హను మాన్‌పేట నుంచి దారి మళ్లించినట్లు తెలిపారు.

నామినేషన్ వేసే విధానం...

నోటిఫికేషన్ విడుదలైన రోజు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ పత్రాలు పొందాలి. నామినేషన్ పత్రాన్ని ఫారం టూలో సమర్పించాలి. ఆ ఫారంతో పాటు అఫిడవిట్ జతపరిచి ఉంటుంది. రూ.10జ్యుడిషియల్ స్టాంపు పేపర్‌పై అఫిడవిట్ సమర్పించాలి. అభ్యర్థి రెండు స్టాంప్ సైజు ఫోటోలు ఇవ్వాలి. ఒకటి నామినేషన్ ఫారంపై రెండోది అఫిడవిట్‌పై అతికించాలి. నోటరీ చేయించాలి. అభ్యర్థి నాలుగు సెట్ల నామినేషన్లు వేయవచ్చు. నామినేషన్ వేసే అభ్యర్థి ప్రత్యేకంగా ఒక బ్యాంక్ ఖాతాను తెరిచి ఎన్నికల కోసం అందులో నుంచే ఖర్చు చూపాలి. నామినేషన్ వేసే అభ్యర్థి వయస్సు 25 ఏండ్లు నిండి ఉండాలి. పోటీ చేసే అభ్యర్థి రాష్ట్రంలోని ఏదైనా నియోజకవర్గంలో ఓటు హక్కు కలిగి ఉండాలి. అభ్యర్థిని ప్రతిపాదించే వ్యక్తి అదే నియోజకవర్గానికి చెందిన వారై ఉండాలి.నామ పత్రాలు దాఖలు చేసే సమయంలో ప్రమాణం చేయాల్సి ఉంటుం ది. ఎస్సీ, ఎస్టీలు అయితే రూ.5వేల డిపాజిట్ చేయాలి, మిగతా అభ్యర్థులు రూ.10వేలు చెల్లించాలి. వీటిని బ్యాంక్ చలానా రూపంలో చెల్లించాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు సంబంధిత అధికారుల నుంచి పొందిన కుల ధృవీకరణ పత్రం సమర్పించాల్సి ఉంటుంది.